www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 01 | ఏప్రిల్ | 2025
పేజీలు 8

# పండుగ రోజు విషాదం

ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రికొడుకు మృతి





2 లో

# నేటి నుంచి సన్నబియ్యం పంపిణీ




-ఖమ్మం జిల్లాలో 410988 రేషన్ కార్డులు
-11,48,031 మంది లబ్ధిదారులు
-7375.868 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పేదలకు సన్నబియ్యాన్ని ప్రభుత్వం నేటి నుంచి పంపిణీ చేయనుంది. పేదలకు రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా అవి దొడ్డ రకంగా ఉండడంతో పక్కదారి పడుతున్నాయి. ప్రతి వ్యక్తికి ఆరు కేజీల చొప్పున ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుండగా వాటిని దళారులు

మిగతా 2లో..

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- మధిరలో విస్తృతంగా పర్యటించిన డిప్యూటి సిఎం భట్టి



**ప్రజాపక్షం/ మధిర :** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని, ముస్లిలందరూ రంజాన్ పండగను భక్తి శ్రద్దలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మధిర పట్టణంలో విస్తృతంగా పర్యటించిన ఆయన పలు కార్యక్రమాల్లో హాజరయ్యారు. పట్టణంలోని ముస్లిం కాలనీలోని మైనార్టీ సెల్ నాయకుడు షేక్.గౌసుద్దీన్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో భట్టివిక్రమార్క పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా డిప్యూటి సిఎం భట్టికి ఘన స్వాగతం పలికి వారి సాంప్రదాయ దుస్తులతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నర్సింహారావు కుమారుడు సాయినికిల్, భార్గవి నూతన వధూవరులను వారి నివాసానికి వెల్లి ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూలం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు.

మిగతా 2లో..

# మత సామరస్యానికి వేదికగా కొత్తగూడెం



-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని
-రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

2 లో

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



-ముస్లిం వ్యతిరేక చట్టాలను అడ్డుకుంటాం
-రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని మంత్రి తెలిపారు. సోమవారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలోని గొల్లగూడెం ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 30 రోజుల పాటు ఎంతో పవిత్రంగా ఉపవాసం ఉండి ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకుంటారని మంత్రి తెలిపారు. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకు వచ్చే చట్టాలను అడ్డుకుంటామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న

మిగతా 2లో..

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు నేత హతం

- దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక
- ఈమెపై రూ.45 లక్షల రివార్డు
- వెల్లడించిన దంతెవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్



మెయిన్‌లో..

# నేటి నుంచి సన్నబియ్యం పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)
కొనుగోలు చేసి ఇతర దేశాలకు, రీసైక్లింగ్ చేసి మరల మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ప్రభుత్వం వాటిని అడ్డుకునేందుకు ఏప్రిల్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న రకం బియ్యాన్ని సరఫరా చేసేందుకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగాది సందర్బంగా లాంఛనంగా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. దొడ్డు రకం బియ్యం సరఫరా చేస్తుండడంతో పేదలు వాటిని వినియోగిచుకోకుండా కిలో రూ. 10ల చొప్పున రేషన్‌షాపు దారులకు లేదా ఇతరులకు విక్రయిస్తున్నారు. దీనితో ప్రభుత్వం దానిని అడ్డుకుని పేదలందరికీ శ్రీమంతులు తినే సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేయాలని తలంచి రేషన్‌షాపుల ద్వారా ప్రతి వ్యక్తికి ఆరుకిలోల చొప్పున పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. జిల్లాలో మొత్తం 4,10,868 రేషన్‌కార్డులుండగా వాటిలో ఆహార భద్రత కార్డులు 3,83,717, అంత్యోదయ కార్డులు 27,268, అన్నపూర్ణ కార్డులు 03 ఉన్నాయి. మొత్తం లబ్దిదారులు 11,48,031 మంది ఉన్నారు. వీరికి 7375.868 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఈనెల ఒకటి నుంచి పంపిణీ చేయనున్నారు. జిల్లాలో మొత్తం 748 రేషన్ దుకాణాలు ఉండగా ఇప్పటికే ఆ దుకాణాలన్నింటికి సన్న బియ్యాన్ని సరఫరా చేశారు. ప్రభుత్వం సూచించినవిధంగా లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా గత నెల రేషన్ బియ్యం పలు దుకాణాల్లో నిల్వ ఉండగా వాటిని ఏమి చేయాలన్నది అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో రేషన్ డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. పాత స్టాక్‌తో పాటు కొత్త స్టాక్‌ను నిల్వ చేసేందుకు సరిపడ స్థలం లేక అవస్థలు పడుతున్నారు.

# ప్రజల్లో సన్నబియ్యం సంతోషం

- నేటి నుండి పంపిణీకి రంగం సిద్ధం
- ముస్తాబవుతున్న రేషన్ షాపులు





ప్రజాపక్షం/భద్రాచలం : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పౌరసరఫరాల చౌకదుకాణాల ద్వారా నేటి నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయనుంది. ఇందు కోసం జిల్లా అధికార యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులకు సన్నబియ్యం చేరుకున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మొత్తం 705428 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ మొత్తంగా 12 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ నేటి నుండి పంపిణీ చేయనున్నారు. పాతకార్డులతో పాటు ఈ సారి కొత్తగా మరో 50 వేల కార్డులకు కూడా బియ్యం ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### నేటి నుండి పంపిణీ...

సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా నేటి నుండి అందివ్వనున్నారు. అన్ని రేషన్ షాపులు ముస్తాబు చేస్తున్నారు. దీంతో ప్రజల్లో సన్నాల సంతోషం కనిపిస్తోంది. గత నాలుగైదు రోజుల నుండి ఏప్రిల్ 1వ తేది కోసం కార్డుదారులు ఎదురుచూస్తున్నారు. ఇంతకాలం పాటు దొడ్డుబియ్యం తిన్న ప్రజలు సన్నబియ్యం తిన నుండటంతో కుటుంబాల్లో సంతోషం నిండుకుంది. చాలా మంది రేషన్ కార్డు దారులు దొడ్డు బియ్యాన్ని రేషన్ షాపు డీలర్లకే కేజీ రూ.10 చొప్పున విక్రయించేవారు. కానీ సన్నబియ్యం ఇస్తుండటంతో ఒక్కగింజ కూడా వదిలే పరిస్థితి లేదు. మరో ప్రక్క రేషన్ షాపుల ఓనర్ల ఆగడాలకు అడ్డుకట్ట పడనుంది. ప్రజల నుండి రూ.10 కొనుగోలు చేసిన వారు బయటకు రూ.20కి విక్రయిస్తూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారు. ఆ రేషన్ బియ్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసి వాటిని సన్నాలుగా మార్చి బహిరంగ మార్కెట్లో కేజి రూ.50 నుండి రూ.60 వరకు అమ్మకాలు సాగించారు. ఇప్పటికే కొన్ని గోదాముల్లో నిల్వలు ఉన్న రేషన్ బియ్యాన్ని కొంత కాలం పాటు సన్నాలుగా మార్చి విక్రయించే ప్రమాదం. కానీ కొంత కాలం తర్వాత నేరుగా సన్నబియ్యాన్నే అమ్మకతప్పదు.

### తలలుపట్టుకున్న రేషన్ డీలర్లు....

సన్నాలు ఇవ్వనుండటంతో రేషన్ షాపు డీలర్లు తలలు పట్టుకున్నారు. ఇప్పటికే వారి వద్ద స్టాక్ ఉన్న దొడ్డు బియ్యాన్ని ఏం చేయాలో అర్థంకాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటిపై అధికారుల నుండి కూడా స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. దీంతో వాటి నష్టాన్ని తామే భరించాల్సి వస్తుందా అనే ఆందోళన చెందుతున్నారు.

# పండుగ రోజు విషాదం

ప్రజాపక్షం/బోనకల్‌: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో రంజాన్ పండుగ రోజు ఓ ముస్లిం కుటుంబంలో తండ్రీ కొడుకు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఆళ్లపాడు గ్రామానికి చెందిన పఠాన్ ఇనూబ్ ఖాన్(75), తనయుడు ఖారీముల్లాఖాన్ (45) రంజాన్ పండుగ సందర్భంగా వారిరువురు నమాజ్‌కు వెళ్లి వచ్చారు. సాయంత్రం 4 గంటల సమయంలో గేదె కోసం తండ్రి ఇంటి సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి వెతుకుతున్నాడు. ప్రమాదవ శాత్తు ఇనూబ్ ఖాన్ చెరువులో కాలు జారి పడ్డాడు. గమనించిన తనయుడు ఖారీముల్లాఖాన్ తండ్రిని కాపాడేందుకు చెరువులోకి దిగాడు. చెరువు మధ్యలో పెద్ద గుంత ఉండటంతో ఇద్దరు మునిగి పోయారు. గమనించిన గ్రామస్తులు వారిని కాపాడేందుకు ప్రయత్నించారు. అప్పటికే వారు. మృతిచెందదినట్లు గుర్తించారు. ఇనూబ్ ఖాన్‌కు ముగ్గురు కుమారులు ఉన్నారు. రంజాన్ పండుగ రోజే తండ్రీ కుమారుడు మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### ఐదుగురిని బలిగొన్న చెరువు...

గ్రామానికి పడమర దిక్కులో ఊరు పక్కనే ఉన్న చెరువులో వేల ట్రిప్పుల మరసను తొలడంతో పెద్ద పెద్ద గుంతలు పడి మృత్యు కౌగిలిగా తయారైంది. చెరువులో 20 అడుగుల లోతున గొతులు ప్రొక్లెయిలతో తవ్వడంతో బారీ గుంతులు ఏర్పడ్డాయి. గతంలో గేదేలు కోసం ఈత వచ్చినప్పటికీ చెరువులోకి దిగిన బుంగ తిరుపతయ్య, మరీదు కృష్ణలు మృతి చెందారు. వీరితో పాటు పదిలం నాగరత్నం, నేడు ఇనూబ్‌ఖాన్, కరీముల్లాలతో కలిసి ఐదుగురు మృత్యువాత పడ్డారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్





(మొదటిపేజీ తరువాయి)
ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మధిరలోని హిందూ స్మశాన వాటికకు చెందిన స్థలంతో పాటు డొంకను ఆక్రమించుకున్న వారిలో బిపిఎల్ కుటుంబాలు మినహా మిగితా వారి ఆక్రమణల్లో ఉన్న నిర్మాణాలు తొలగించి ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌ను డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



(మొదటిపేజీ తరువాయి)
వక్ఫ్ సవరణ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందన్నారు. ముస్లింలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి, పలువురు ముస్లిం మతపెద్దలు, నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ...



రంజాన్ పండుగ సందర్బంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గాంధీచౌక్‌లోని ఈద్గా నందు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం గొల్లగూడెం ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల్లో మంత్రి అజయ్‌కుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మత సామరస్యానికి వేదికగా కొత్తగూడెం



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : అనాది నుంచి మత సామరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమతాలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహేబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి.సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# మీ అందరికీ జీరో బిల్లులు వస్తున్నాయా..
# రైతు భరోసా డబ్బులు వచ్చాయా...





**ఎర్రుపాలెం మండలంలో డిప్యూటి సిఎం ఆత్మీయ పలకరింపులు**



**ప్రజాపక్షం/మధిర :** మీ అందరికి జీరో బిల్లులు వస్తున్నాయా... పెద్దయ్య నీకు రైతు భరోసా డబ్బులు వచ్చాయా అంటూ ఎర్రుపాలెం మండలంలోని గ్రామస్తులతో ఆత్మీయ పలకరింపులు చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికి అందిస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని శనివారం సాయంత్రం కాచవరం గ్రామంలోని ఓం శ్రీ పార్వతీ సమేత అమృత లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులతో ముచ్చటించారు. కాచవరం గ్రామానికి చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కేషు నరసమ్మను ఆమె ఇంటికి వెళ్లి పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలతో సమావేశమైన ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీల్లో భాగంగా గృహజ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్రమంలో 200యూనిట్లలోపు విద్యుత్ వాడుతున్న గృహ వినియోదారులకు జీరో బిల్ వస్తుందన్నారు. ఈ పథకం ద్వారా 90శాతం వరకు గృహ వినియోగదారులు లబ్ధిపొందుతున్నామని గ్రామస్తులు డిప్యూటీ సిఎంకు తెలిపారు. గత ప్రభుత్వంలో కంటే మన ప్రభుత్వం విద్యుత్ సరఫరా చాలా నాణ్యతగా ఇస్తున్నదని రైతులు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం కింద వంట గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం రూ.500 ఇస్తుందని, సబ్సిడీ డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో పడుతున్నాయా అని భట్టి మహిళలను ఆరా తీశారు. పొదుపు సంఘంలో ఉన్న మహిళలకు ఇందిరమ్మ డైరీ పథకంలో సబ్సిడీపై గేదెలను ఇస్తామని తెలిపారు. కాచవరం గ్రామంలో రేషన్‌షాపు లేకపోవడంతో లక్ష్మీపురం గ్రామానికి వెళ్లి తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామంలోనే రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని, ఆర్టీసి బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని గ్రామస్తులు కోరారు. దీనికి స్పందించిన భట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి అయిందని గ్రామంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను పంపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, రానున్న రోజుల్లో రేషన్‌షాపుల ద్వారా నిత్యవసర వస్తువులను ఇందిరమ్మ అభయహస్తం కింద పంపిణీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉగాది పర్వదినం రోజు నియోజకవర్గ ప్రజలతో ఆత్మీయంగా కలవడం ఆనందం ఉందని డిప్యూటీసిఎం ప్రజలతో, నాయకులతో అన్నారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వేజెండ్ల సాయి, బాషాతో పాటు ఆయా గ్రామాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలు సోమవారం జరగ్గా, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. రంజాన్ మాసం చివరిరోజు ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని జవహర్ నగర్ లో గల ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు కొనసాగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు నియోజకవర్గ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని కొనియాడారు. అందరూ సమానమనే విషయాన్ని రంజాన్ తెలుపుతుందన్నారు. పేద, ధనిక బేదం మరిచి అంతా ఒకే చోటికి చేరి దేవునికి ప్రార్ధనలు చేసే గొప్ప కార్యక్రమం అల్లాహ్ ప్రసాదించటం అద్భుతమన్నారు. అభిమానుల ఇండ్లకు రంజాన్ పర్వదినం సందర్భంగా పలువురు సండ్ర అభిమానులు, మాజీ కౌన్సిలర్ల ఇండ్లకు సండ్ర వెళ్ళారు. పట్టణంలోని రాజీవ్ నగర్ లోని బి.ఆర్.ఎస్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ అనీష్ అబ్దుల్లా నివాసానికి, వెంగళరావు నగర్ లోని బాషా నివాసాలకు వెళ్ళి ప్రత్యేకంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, మల్లూరి అంకం రాజు, షేక్ రఫీ, చాంద్ పాషా, అమరవరపు కృష్ణారావు,అద్దంకి అనిల్, గండ్ర రఘు, మేకల నరసింహారావు, మారుతి సూరిబాబు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వెదుళ్ళ నాగు, గాదె సురేష్, మిద్దె శ్రీను, వినుకొండ వెంకటేశ్వరావు తదితరులున్నారు.

**రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సండ్ర**



## ఘనంగా రంజాన్ వేడుకలు

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మండల వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లీం మైనార్టీలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం గ్రామ శివారుల్లోని ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ముస్లీంలు ప్రార్థనలు నిర్వహించారు. ప్రధానంగా తిప్పనపల్లి, మహ్మద్‌నగర్, చంద్రుగొండ గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ప్రార్ధనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ శివరామక్రిష్ణ ఆధ్వర్యంలో పటిష్టమైనా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**ప్రజాపక్షం/చింతకాని :** రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆత్మ కమిటీ డైరక్టర్ కొప్పుల గోవిందరావు అన్నారు. ఆదివారం లచ్చగూడెంలో మసీదులో ఉపవాస దీఓలు చేస్తున్న ముస్లీం సోదరులకు ర్పాటు చేసిన ఇఫ్తార్‌విందు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇఫ్తార్ విందులతో సోదరభావం పెంపొంది ప్రజల మధ్య ఐకృత పెరుగుతుందన్నారు. ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని మండలంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం మండలంలోని ఆయా గ్రామల్లోని ఈద్గాల వద్ద ముస్లీంలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మతపెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు.ఈ సందర్భంగా మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు పాషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు నెల రోజులు లోక కళ్యాణార్ధం అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసం ఉండి సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీలో రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తి,శ్రద్ధలతో సోమవారం జరుపుకున్నారు. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రవక్తలు ఖురాన్ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ముస్లింలు ఒకరినొకరి ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మద్దులపల్లిలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి కలిసి ముస్లింలను ఆలింగనం చేసుకొని ఈద్‌ముబారక్ తెలిపారు. అలాగే తెల్దారుపల్లిలోని ముస్లింలకు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మద్దులపల్లిమార్కెట్ చైర్మన్ భైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, ఏటుకూరి సుధాకర్, సిపిఐ నాయకులు, ముస్లిం పెద్దలు సయ్యద్ సాదిక్‌ఆలీ, మొహమ్మద్ గౌస్, షేక్ జానీ, కేకే ఇన్ఫ్రా ప్రొపరైటర్స్, నన్నేసాహెబ్‌ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఎస్‌కే ఖలీల్, ఎస్‌కే ఖదర్ తదితరులు పాల్గొన్నారు.

## కంభంపాటి భాగ్యమ్మకు నివాళులర్పించిన సండ్ర



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పట్టణంలోని శ్రీనివాస టాకీస్ వీధికి చెందిన కంభంపాటి మల్లిఖార్జున్ రావు(మల్లి) మాతృమూర్తి భాగ్యమ్మ ఇటీవల పరమదించగా సోమవారం సత్తుపల్లి పట్టణంలో పర్యటించిన సండ్ర వారి నివాసానికి వెళ్లి భాగ్య మ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులర్పించి, మల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. సండ్ర వెంట కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, మల్లూరి అంకంరాజు, షేక్ రఫీ, చాంద్ పాషా, అమరవరపు కృష్ణారావు, అద్దంకి అనిల్, గండ్ర రఘు, మేకల నరసింహారావు, మారుతి సూరిబాబు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వెదుళ్ల నాగు, గాదె సురేష్, మిద్దె శ్రీను, జొన్నలగడ్డ కృష్ణ, వినుకొండ వెంకటేశ్వరావు తదితరులున్నారు.

## నేలకొండపల్లిలో రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని వివిధ గ్రామాలలో రంజాన్ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మసీద్ లలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. హిందు, ముస్లిం లు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలం లోని కోరట్లగూడెం లో జరిగిన వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, జెర్రిపోతుల అంజిని తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో పలు చోట్ల మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, రియల్టర్ల సంఘం నాయకులు తెల్లగొర్ల లింగస్వామి, షేక్ ఖాసిం సాహెబ్, గంజికుంట్ల వెంకన్న, కుర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/కరకగూడెం:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి మదాసు అఖిల్ డిమాండ్ చేశారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పినపాక మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మదాసు అఖిల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాన్ని, అహంకారన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ ఘటనలనీ, నిర్బంధాలనీ, నియంతృత్వాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు



**ప్రజాపక్షం/మణుగూరు :** సమితి సింగారం గ్రామంలో సోమవారం జరిగిన సీపీఐ మండల కార్యదర్శి జంగం మోహన్ రావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు రాయల బిక్షం , కరకగూడెం సిపిఐ మండల కార్యదర్శి వంగర సతీష్, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు తోట రమేష్, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, మాజీ వార్డు మెంబర్ కనితి సత్యనారాయణ, ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, మహిళా సంఘం మణుగూరు మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత



**ప్రజాపక్షం/మణుగూరు:** రంజాన్ ఈద్ఉల్ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని పేదవారి ఆకలి తీర్చేందుకు తమ శక్తి మేరకు కృషి చేయాలని, మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను స్ఫూర్తిగా తీసుకొని మణుగూరు ఏరియా ఐఎన్టియుసి బ్రాంచ్ కార్యదర్శి, సామాజిక కార్యకర్త షేక్ అబ్దుల్ రవూఫ్ ఏరియా సేవా కార్యదర్శి షాకిరా దంపతుల ఆధ్వర్యంలో పీవీ కాలనీ తమ నివాస గృహంలో 35 మంది నిరుపేద పేద ముస్లింలకు రంజాన్ తోఫా అనగా పదిహేను రకాల నిత్యవసర వస్తువులు మరియు చీరలు, దుస్తులు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. దంపతులిద్దరూ తమ కుటుంబ సభ్యుల సంపాదన నుండి మరియు బంధువులతో కూడా ఏదో ఒక రూపేణ ఏదో ఒకచోట వృద్ధులకు, నిరుపేదలకు, అనాధలకు ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. రంజాన్ పండుగ సందర్భంగా తోఫా అందుకున్న పేద ముస్లింలు రవూఫ్ షాకిర దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అల్లాహ్ ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా నిలవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రవూఫ్, షాకిరా, ఆరిఫ్ పాషా, ఆసిఫ్ పాషా, ఆఫ్రిన్,గౌసియా, అప్సరున్నిసా బేగం, తస్లీమా సేవా సభ్యులు సంధ్య, సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్, ఏరియా సేవా సభ్యులు నిరుపేద ముస్లింలు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో రంజాన్ పర్వదినంను పురస్కరించుకొని ముస్లిం సోదరీ సోదరీమణులు దివాసును ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ ఉపవాస దినములను ముగించుకొని, ఉదయ కాలం నుండి మసీదు ప్రాంగణములలో పిల్లలు పెద్దలతో ప్రార్ధనలను నిర్వహించుకున్నారు. మత సామరస్యానికి ప్రతికాగా గ్రామాలలో కులమత బేధాలు లేకుండా ప్రేమానురాగాలతో అందరినీ కలుపుకొని ప్రత్యేక తీపి పదార్ధాలతో అందరికీ పంచుతూ కోలాహలంగా రంజాన్ దివాసును ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం బిజెపి ప్రభుత్వం ముస్లిం సోదరులకు వ్యతిరేకంగా రూపొందించిన బిల్లును వక్ఫ్ రద్దును నిరసిస్తూ సాధారంగా రంజాన్ దివాస్ రోజున మసీదుల్లో ముస్లిం సోదరుల నల్ల రిబ్బన్‌ను ధరించి, తమ అసంతృప్తి సంఘీభావమును తెలియజేశారు. ఈకార్యక్రమానికి ముస్లీం పెద్దలు, ముస్లీం సోదరులు మద్దతు తెలిపారు.

# ఉపాధి కూలీలకు శుభవార్త

**దినసరి కూలీ రూ.307కు పెంపు**

**ప్రజాపక్షం/చింతకాని :** ఉపాధి కూలీలకు కేంద్రం దినసరి కూలి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన కూలిని ఏప్రిల్ 1వ తేది నుంచి చెల్లించనున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో 6.31 లక్షల జాబ్‌కార్డుల కూలీలకు లబ్ధి కలుగనుంది. ఏటా ఏప్రిల్ 1వ తేదీ నుంచి దినసరి కూలిని ప్రభుత్వం పెంచుతుంది. తాజాగా రూ.307కు పెంచుతున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం 2005లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించింది. పథకం ప్రారంభంలో దినసరి కూలి రూ.87.50 చెల్లించారు. పదేళ్ల కిందటి వరకు రూ.193 చెల్లించారు. ఏటా రూ.10 నుంచి 30వరకు దినసరి కూలి పెంచేవారు.ఈసారి కేవలం రూ.7కే పరిమితం కావడంతో కూలీల్లో అసంతృప్తి కనిసిప్తోంది.

### వేసవి భత్యం ఊసే లేదు...

ఉపాధిహామీ కూలీలకు కేంద్రం గత ఏడాది అధికంగా దినసరి కూలీని పెంచింది. 2022లో రూ.12 పెంచగా 2023లో రూ.15 అదనంగా చెల్లించారు.2024లో రూ.28 కూలి పెంచారు. తాజాగా ఏడు రూపాయలే పెంచడంతో కూలీలు పెదవి విరుస్తున్నారు.గతంలో ఫిబ్రవరి నుంచి జూన్ వరకు ఉపాధి కూలీలకు వేసవి భత్యం సైతం చెల్లించేవారు.ఈ 6 నెలల్లో 15 శాతం 30 శాతం వరకు అధికంగా ఈ



భత్యం అందేది. గత మూడేళ్ల నుంచి ఈ వేసవిభత్యం తొలగించారు. పార, గడ్డపార భత్యాలను కూడా వారానికోసారి చెల్లించేవారు.వాటిని కూడా నిలిపివేశారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పెరిగిన కూలీలు...

ఉపాధి హామీ కూలీలకు వేసవిలో అధికంగా పనులు దొరికేవి. వ్యవసాయ పనులు పూర్తికావడంతో మూడు నాలుగు నెలల పాటు కూలీలు ఉపాధి పనుల్లో తీరిక లేకుండా ఉండేవారు. రెండు జిల్లాల్లో నిత్యం రెండు లక్షల పైగా కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యేవారు. గత మూడు సంవత్సరాల నుంచి పరిస్థితి మారిపోయింది. కూలీలు ఉపాధి పనులపై ఆసక్తి చూపలేదు. ఇందిర్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధిహామీ పనికి వెళ్లే వారికే అని రాష్ట్ర ప్రభుత్వం నిబంధన పెట్టడంతో ఈ ఏడాది ఉపాధిహామీ పనికి కూలీల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజాపక్షం/మణుగూరు:** రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తు చేసుకొను అభ్యర్థులు దళారుల మాయ మాటలు విని మోసపోవద్దని మణుగూరు ఎంపిడిఓ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఆర్థికంగా, వృత్తి పరంగా అభివృద్ధి చేయడానికి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయనుందని, ఈ పథకం కింద అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువతీ, యువకులు ప్రయోజనం పొందవచ్చని ఆయన తెలిపారు.



### అర్హతలు...

అభ్యర్థి వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. నిరుద్యోగంగా ఉండి, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందేందుకు ఆసక్తి కలిగి ఉండాలి. ఏదైనా గుర్తింపు పొందిన ఒక నైపుణ్య శిక్షణ పూర్తి చేసి ఉండాలి లేదా శిక్షణ తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. దరఖాస్తు ప్రక్రియ : అర్హులైన అభ్యర్థులు మీ సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయం, మణుగూరు నందు సమర్పించాలి. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతుందన్నారు.

### దళారులను నమ్మొద్దు! మోసపోవద్దు...

కొంతమంది వ్యక్తులు అధికారుల పరిచయం ఉంది, పై స్థాయిలో మాట్లాడి మీ పని ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. లబ్ధిదారులు అటువంటి మాటలను నమ్మకూడదు. ఈ పథకంలో ఎటువంటి మధ్యవర్తిత్వం ఉండదు. కాబట్టి, దళారులను నమ్మి మోసపోకండి. ఏవైనా అనుమానాలు లేదా సమాచారం కావాల్సిన వారు మండల పరిషత్ కార్యాలయం లేదా అధికారిక హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించాలని ఎంపిడిఓ కోరారు.

# ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**-నీళ్ళ కేటాయింపులో**
**జిల్లాకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం**
**-గోదావరికి గండి ఎందుకు పెట్టారు..?**

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సోమవారం మంచికంటిభవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేఖరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మంత్రి తుమ్మల గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లో జరుగుతున్న వాస్తవాలు వెలికి తీయడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా నాయకత్వంతో కలిసి సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్న కుమ్మరిగూడెం నుంచి జూలూరు పాడు వరకు ప్రాజెక్టు,పంప్ హౌస్ లు, కాల్వలు పరిశీలించామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు,పని మద్యలోనే ఆగిపోయింది. రిజర్వాయర్ లేదు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గోదావరి నదికి గండికొట్టించి నీటిని సీతారామ కాలువకు మళ్ళించారు అన్నారు. ఈ నీళ్ళు దుమ్ముగూడెం ఆనకట్ట వల్ల హెవీ వాటర్ ప్లాంట్, మిషన్ భగీరథ, సింగరేణి అవసరాల కోసం నిల్వ ఉన్నవి,గండి కొట్టడం వల్ల ఇప్పుడు పూర్తిగా అడుగంటి పోయాయి, తాగునీటికి కూడా కష్టాలు వస్తాయి అని చెప్పారు. ముఖ్యమంత్రిని తీసుకువచ్చి హడావుడిగా ప్రారంబించింది పంప్ హౌస్ లు మాత్రమే, గోదావరి జలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఇవ్వడానికి ఎటువంటి పనులు చేపట్టలేదు, భద్రాచలం, పినపాక, కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గాలకు నీళ్ళు రాకుండా కుట్ర చేసి డిజైన్ మార్చారనీ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కాకుండా గోదావరి జలాలు ఆంధ్ర ప్రాంతానికి తర




లించే కుట్ర దాగి ఉందని అన్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం పునరావాసం పెండింగ్లో ఉన్నాయి. జూలూరుపాడు వినోబా నగర్ నుంచి సాగర్ కాలువకు నీటిని అక్రమంగా మల్లించడం కోసం హడావుడిగా కాలువలు తవ్వారు. ఈ విషయాలు మేము గుర్తించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు పెంచి ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు పిల్ల కాల్వల ద్వారా అనుసంధానం చేస్తూ సాగు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు కునీళ్ళు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ 12 న కొత్తగూడెం లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, జిల్లా రైతాంగం మొత్తం కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిపిఎం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె.రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగిపోయిన సాక్షరభారత్ పథకం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశలు**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నిరక్ష్యరాస్యతను నిర్మూలించాలనే ఉద్దేశంతో గతంలో ప్రభుత్వం సాక్షరభారత్ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఆయా గ్రామాల్లో సాక్షరభారత్ కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామానికి కోఆర్డినేటర్లు కూడా నియమించారు. ఈ కేంద్రాలలో నిరక్షరాస్యులు చదువుకునేవారు, ఈ పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో ఆపే సింది. మండలంలో నిరక్ష్యరాస్యులుగా గిరిజనులే ఎక్కువగా ఉన్నారు. ఆయా గ్రామాల్లో చాలా మంది చదువును మధ్యలోనే ఆపేశారు. సాక్షరభారత్తో కొంతమేర చదువుకుని ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించారు. ప్రస్తుతం సాక్షరభారతను ఆపేయడంతో నిరక్ష్యరాస్యులు అలాగే ఉండి పోయారు. కొత్తగా నవభారత్ సాక్షర అనే కార్యక్రమాన్ని తీసుకొస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించినా ఆచరణకు నోచుకోలేదు. దీంతో సాక్ష రభారత్ పథకానికి మంగళంపాడింది.

### నిలిచిన అమ్మా, నాన్నల చదువు...

సాక్షరభారత్ పథకం 2009న ప్రారంభమైంది. దాదాపు తొమ్మిది సంవత్సరాల తరువాత 2018లో సాక్షర భారత్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం ఆపేసింది. కేంద్రం నుంచి నిధులు నిలిచిపోవడంతో ఈ పథకానికి స్వస్తి చెప్పారు. నిరక్ష్యరాస్యులైన తల్లిదండ్రులకు అక్షరాలు నేర్పించాలని సూచించారు. ఇందు కోసం పిల్లలు, ఉపాధ్యాయులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో కరోనా రావడంతో



పథకం అమలు జాడేలేదు.

### మహిళలే ఎక్కువ...

మహిళల అక్షరాస్యత పెంపుపై ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మండలంలో నిర క్ష్యరాస్యుల్లో అధికభాగం అతివలే ఉన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం వయోజన విద్య, అక్షరకిరణం కార్యక్రమాలను చేపట్టింది. తర్వాత సాక్షర భారత్ ను తీసుకొచ్చింది. ఈ కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఖాళీగా ఉన్న సమయాల్లో, సాయంకాలం కొంత సమయాన్ని కేటాయించి చదువుకునే వారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినందునా ఈ పథకంపై దృష్టి సారించి అమలు చేస్తే మహిళల్లో నిరక్ష్యరాస్యత రేటును తగ్గించొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి శ్రీలత



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ పరిధిలో గల జింకలగూడెం గ్రామంలో ముస్లీం సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లీం సోదరులు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



### ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి...

సారపాక గ్రామ పంచాయితీ పరిధిలోని గాంధీనగర్‌లో గల కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భూక్యా కృష్ణ, బెజ్జంకి కనకచారి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం పర్యటించారు. ఈసందర్భంగా పాత జిన్నెలగూడెం, రాజుపేట గ్రామాలలో నాలుగు కోట్ల తొంబై లక్షలతో నిర్మించే రెండు చెక్ డ్యామ్‌లను, మండల కేంద్రంలో వైయస్సార్ నగర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 40లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, రాజుపేటకాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 60లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు




ఆయన శంకుస్థాపన, భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌కుమార్, డిఈ మోతిలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, సీనియర్ నాయకులు బత్తుల అంజి, కారం సుధీర్‌కుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ శాఖ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలతో ఇబ్బందులు పడుతున్నాం..



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు రాజుపేట గ్రామంలో బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీల ద్వారా గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి రాజుపేట గ్రామ ప్రజలు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం మణుగూరు

**ఎమ్మెల్యేకు రాజుపేట గ్రామ ప్రజల వినతి**

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామంలో 50 సంవత్సరాలుగా నివసిస్తున్నామని, రోజుకి సుమారు 700 వందన ఇసుక లారీలు, బొగ్గు టిప్పర్లు, విపరీతంగా తిరగడం వలన వచ్చే దుమ్ము దూళికి రాజుపేట గ్రామస్తులకు శ్వాసకోత సమస్యలు ఏర్పడి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నామని, భారీ వాహనాల కారణంగా పిల్లలు, వృద్దులు రోడ్డు దాటే పరిస్థితి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, గతంలో సింగరేణి అధికారులతో మాట్లాడితే రోజు రోడ్లపై వాటర్ కొట్టిస్తామని చెప్పి ఆ మాటను పక్కకి పెట్టారని కావున రాజుపేట గ్రామస్తులపై దయవుంచి మాకు న్యాయం చేయగలరని కోరారు.

## యూనివర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సందీప్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శదించిందని ప్రచారం చేసిన చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాన్ని, అహంకారన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కార్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారని, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని, ఈ ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల అలాగే యూనివర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి క్షధర్ బాబు అత్యంత దురుత్సాహకరమైన రీతితో వ్యవహరించి వాఖ్యలు చేశారని అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని లేనిపక్షంలో విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి ఇంటిని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల కేంద్రంలోని ప్రాచీన కొమ్మూరు ఈద్గా నందు ముస్లిం సోదరులంద రూ అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో ఈద్‌ల్ఫితర్ నమాజును ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మత గురువు మాట్లాడుతూ రంజాన్ నెలలో ఖురాన్ గ్రంథం ఆవిష్కరించిందని, ఈనెల 1000 నెలల్లో చేసుకున్న పుణ్యాలతో సమానమని, అతి పవిత్రమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులందరూ అత్యంత కఠోరమైన ఉపవాస దీక్ష చేసి తమ పాపాల నుండి విముక్తి కొరకు ఆ అల్లాను ప్రార్థిస్తారని అన్నారు. అదే విధంగా మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అందులో భాగంగా నమాజు, రోజా, ఫిత్రా, జకాత్, వీరె వీరిగా ధాన ధర్మాలు చేయాలని, పరమత సహనాన్ని పెంపొందించాలని, ఎదుటి వారితో సోదర భావంతో మెలగాలని, వారిపై, జాలి, కరుణ, దయ చూపించాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈసారి ఈద్ నమాజ్‌ను ముస్లిం సోదరులు కేంద్ర ప్రభుత్వం వత్తు బోర్డు విషయంలో ప్రవేశపెట్టనున్న బిల్లుకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ ఈద్ నజామ్‌లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జామా మసీద్ కమిటీ సభ్యులు, మత గురువు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈద్గా నమాజ్‌లో పాల్గొన్న విజయ్‌గాంధీ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీలో గల జింకలగూడెం గ్రామ మసీదు కమిటీ, ముస్లిం సోదరుల ఆత్మీయ ఆహ్వానము మేరకు రంజాన్ పర్వదినం సందర్భంగా అల్లాహ్ ఆశీర్వాదముకై ఈద్గా నమాజ్‌లో పినపాక నియోజకవర్గ నాయకులు, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్‌గాంధీ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/గుండాల :** ఛతీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదీవాసులపై కేంద్రప్రభుత్వం కగార్ పేరుతో పోలీస్ ఎన్‌కౌంటర్ లు జరపడాన్ని నిరసిస్తూ ఏప్రెల్ 8న హైద్రాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసి పార్టి జిల్లానాయకులు కోరం సీతారాములు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ , ఆపరేషన్ కగార్ పేరుతో సహజ సిద్దంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పోరేట్ కంపెనీలకు కారుచౌకగా కట్టబెట్టేందుకు ఆదివాసీలను బలవంతంగా గ్రామాలను ఖాళీ చేయించి ఆ వనరులన్ని బిజెపి అనుకూలకార్పోరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్ర చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్శక రవి, వై వెంకన్న, ఉపెందర్, అశోక్, రామరావు, క్రిష్ణ, నరెందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా రంజాన్ వేడుకలు



- మసీద్‌ల్లో ఘనంగా ప్రార్థనలు
- మిత్రులకు సేమ్యాలు, బిర్యానీ పంటకాలు
- ఆనందోత్సాహాల్లో కుటుంబాలు





**ప్రజాపక్షం/భద్రాచలం :** ఇస్లాం సాంప్రదాయం ప్రకారం ఉపవాస దినాలు ముగిసిన మరుసటి రోజు జరుపుకునే పండుగే రంజాన్, ఈదుల్ ఫిత్ర్ ,ఈ పండుకను ముస్లీం సోదర కుటుంబాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిష్టగా జరుపుకుంటారు. ఈ వేడుక సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దీంతో జిల్లా అంతా ప్రేమా ఆప్యాయతలు, సెంట్ వాసలతో ఘుమఘుమలాడింది. రంజాన్ పర్వదినాన్నిపురస్కరించుకుని ఉదయాన్నే లేచిన దేహాలను పరిశుభ్రం చేసుకుని, మసీద్‌లు వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఆచరించారు. ఈ సందర్భంగా కుటుంబం అంతా నూతన వస్త్రాలను ధరించారు. మరో ప్రక్క ఈ వారికి కలిగిన దాంట్లో పేదకుటుంబాల వారికి చేయూతనందించారు. కొత్తగూడెంలో జరిగిన ప్రార్థనల్లో కొత్తగూడెం ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, ఎస్‌కే సాబీర్ పాషా పాల్గొన్నారు. భద్రాచలంలో ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లీం సోదరులతో ఆలింగనం చేసుకున్నారు.

**ఆలీంగనాలు...**

మసీదుల్లో ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లీం సోదరులు ఒకరినొకరు ఆలింగం చేసుకుని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మరింత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం స్నేహితులను కలుసుకుని రంజాన్ వేడుక సంబురాలు జరిపారు. అనంతరం వారివారి గృహాల్లో ప్రత్యేకంగా తయారు చేసిన సేమ్యాలను ఇరుగుపొరుగువారికి, సన్నిహితులకు, స్నేహితులకు సంతోషంగా అందజేశారు. మరో ప్రక్క ముఖ్యులైన వారిని ఇళ్లకు పిలుచుకుని ముస్లీం సాంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక వంటకాలు తయారు చేసి వడ్డించారు.

**ఆనందోత్సాహాలు...**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇస్లాం సాంప్రదాయ కుటుంబాలు ఆనందోత్సహాల్లో మునిగితేలాయి. కఠోర ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే ఈ వేడుకను ప్రతీ ఒక్క ముస్లీం కుటుంబం సంతోషాల నడుమ జరుపుకుంటుంది. కుటుంబీకులంతా ఒకదగ్గరుకు చేరుకుని కలివిడిగా మెలిగారు. నూతన వస్త్రాలు, పిండి వంటలు, అత్తర్ పరిమళాలు పండుకకు మరింత ప్రత్యేకతను తెచ్చిపెట్టారు. తోటివారిని సాహయం చేయాలనే సిద్ధాతాలను పాటించారు. మృతి చెందిన వారి పితరులను తలుచుకుంటూ సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి పూలు చల్లారు. రంజాన్ సందర్భంగహా పిల్లా పాపలు, బంధుమిత్రులతో ఇళ్లన్నీ కళకళ్లాడాయి.

# రంజాన్ అందరి ఇండ్లలో సంతోషాన్ని నింపాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రంజాన్ పవిత్ర పర్వదినం అందరూ ఇండ్లలో సంతోషాన్ని నింపాలన్నారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్. రంజాన్ మాసం చివరి రోజు జరిగిన ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా జవహర్ నగర్ లోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్ధనలకు ఎంఎల్‌ఏ డా.మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగందర్ లు హాజరై , ముస్లిం సోదరులను కలుసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎం.ఎల్.ఏగా నేను, రాష్ట్ర నాయకుడు డా.మట్టా దయానంద్ లు మీకు పూర్తిగా అండగా ఉంటామన్నారు. అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి, రాష్ట్ర మంత్రులు తుమ్మల, పొంగులేటిల సహకారంతో ముస్లిం పెద్దలు తెలిపిన అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సత్తుపల్లి, కల్లూరులలో షాదీఖానాలను త్వరలో నే పూర్తి చేసి అందిస్తామన్నారు. రంజాన్ పర్వదినంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్‌ని ప్రార్ధించారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మాజీ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, నాగుల్ మీరా, పట్టణ పార్టీ అధ్యక్షుడు గాదే చెన్నకేశవరావు, కమల్ పాషా, షరీఫ్, చల్లగుళ్ళ నరసింహారావు, జీవన్, రఫీ, యూనిస్, గఫార్, మెకానిక్ షఫి తదితరులున్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా శ్రీదేవి వసంత నవరాత్రోత్సవాలు



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేపీ, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శ్రీ అమ్మవారి వసంత నవరాత్రోత్సవాలలో వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం ఉదయం నాదనీరాజనం, శ్రీ చక్రార్చన, సూర్యనమస్కారములు, శ్రీ సూక్త పారాయణ, చండీసప్తసతీ పారాయణము, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, లక్షభిల్వార్చన, అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, మధ్యాహ్నాం అమ్మవారికి మహానివేదన, అనంతరం మల్లెమాలతో లక్షకుసుమార్చన, శ్రీ లలితానహస్రనామహవనము నిర్వహించారు. సాయంత్రం నీరాజన మంత్రపుష్పము, ప్రసాదముల వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, ఋత్వికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** మండల పరిధిలోని వినాయకపురం శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ జాతరకు భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉగాది పండుగ కావటంతో జాతరను వీక్షించేందుకు ఇతర మండలాల నుండి భక్తులు వినాయకపురం గ్రామం చేరుకోవటంతో ట్రాఫిక్‌కు అంతరాయమేర్పడింది. సుమారు నాలుగు గంటల పాటు పోలీసులు శ్రమించి ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు. ఐదు రోజులు పాటు జరిగే జాతర సందర్భంగా ఆదివారం చివరిరోజు కావటంతో అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకమండలి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** కేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లీం మైనార్టీలకు వ్యతిరేకంగా వక్ఫ్‌బోర్డు మార్పిడి బిల్లును తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని దానిని విరమించుకోవాలని ముస్లీం మైనార్టీలు నల్లబ్యాడ్జీలతో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. చంద్రుగొండ, తిప్పనపల్లి, మహహ్మద్‌నగర్ ఈద్గాల వద్ద నల్లబ్యాడ్జీలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నిదానాలు చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు భూములను స్వాధీనపరచుకోవడానికి దొడ్డిదారిన బిల్లు తేవాలని చూస్తుందని, దీనిని పలు పార్టీల వ్యతిరేకించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మతాల పేరిట ప్రజలను విభజిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ముత్తయ్యకు బిఆర్ఎస్ నివాళి



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండల పరిధిలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనకం ఉపేందర్ తండ్రి ముత్తయ్య దశ దిన కర్మలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయ శంకర్, ధరావత్ వికాస్, వాంకోడోత్ పూర్ణ, సాగబోయిన సతీష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముత్తయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వైరా నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానోత్ మదన్ లాల్ ముత్తయ్య కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా మాట్లాడారు. మనోధైర్యాన్ని కల్పించారు. అండగా ఉంటామని తెలిపారు.

## మోరంపూడి రమేష్‌కు ఘననివాళి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండల పరిధిలోని సూరంపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కారంపూడి అప్పారావు సోదరుడు మోరంపూడి రమేష్ దశదిన కర్మలు సోమవారం జరిగాయి. ఈ దశ దిన కర్మల్లో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్ఏలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావులు, అదే విధంగా అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణలు హాజరయ్యారు. ఈసందర్భంగా మోరంపూడి రమేష్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తిం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు బైటి రాజేష్, వాడే నాగరాజు, నందమూరి సురేష్, వేముల నాగేశ్వరరావు, బిక్కుమళ్ల సుధాకర్, వేముల సతీష్, సత్యనారాయణ, హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/గుండాల :** నెలరోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉండి అనంతరం ముస్లీమ్ సోదరులు మండల కేంద్రంతో పాటు , కాచనపల్లి లోసోమవారం ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద, కాచనపల్లిలో మజీద్ వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు దివ్య కురాన్ లోని సూక్తులను వివరించారు. అనంతరం ఒకరికి ఒకరు అలైబలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముస్లింల పవిత్ర రంజాన్ ఈద్‌ఉల్ ఫితర్ పర్వదినాన్ని ముస్లింసోదరులు నిర్వహించారు. మండల పరిదిలోని గార్ల ఒడ్డు, తిమ్మారావుపేట, రాయమాదారం, రేపల్లెవాడ, బురదరాఘువాపురం, ఏన్కూరు తదితర గ్రామాల్లో ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నరు, పెద్దలు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పర్వదిన వేడుకలకు వివిధపార్టీల నాయకులు హాజరై ముస్లింసోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సిఎం మాటలకు, చేతలకు చాలా వ్యత్యాసం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ముఖ్యమంత్రి మాటలకు, చేతలుకు చాలా వ్యత్యాసం ఉందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మ ణ్ విమర్శించారు. మార్చి 31లోగా అర్హత కలిగిన రైతులందరి ఖాతాలలో వెస్తానన్న రైతు భరోసా ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన గడువు ముగుస్తున్నా, రాష్ట్రంలో ఉన్న సగం మంది రైతులకు రైతు భరోసా నిధులు జమ కాలేదని, బహిరంగ సభ పెట్టి ఉకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు, రైతులకు లాభం చేకూరదని తక్షణమే రైతు భరోసా ఖాతాలలో జమ చేసి వారి చిత్తశుద్ధిని నిరుపించుకోవాలని హితవు పలికారు.

# ఎంపి వద్దిరాజుకు టియుడబ్ల్యూజె (ఐజెయు) సన్మానం

**-రైల్వేపాసులపై రాజ్యసభలో గళం విప్పినందుకు కృతజ్ఞతలు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణపై ఇటీవల రాజ్యసభలో గళం విప్పడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చలు జరిపి 50 శాతం రాయితీని తిరిగి కొనసాగించేందుకు కృషి చేస్తున్న ఎంపి వద్దిరాజు రవిచంద్రను టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు సన్మానించారు. సోమవారం ఖమ్మంనగరంలోని ఎంపి వద్దిరాజు రవిచంద్ర స్వగృహంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) ముఖ్య నేతలు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువ కప్పి మెమోంటోతో సత్కరించారు. కరోనాకు ముందు దేశ వ్యాప్తంగా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టుకు రైల్వే ఛార్జీలో 50 శాతం రాయితీ సౌకర్యం ఉండేది. కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వేపాస్‌లు జారీ చేయడాన్ని కూడా నిలిపివేశారు. ఈ విషయంపై టియుడబ్ల్యూజె (ఐజెయు) పలుమార్లు ఎంపి వద్దిరాజు రవిచంద్రను కలిసి విన్నవించడం జరిగింది. దీనికి స్పందించి ఎంపి వద్దిరాజు రవిచంద్ర ఇటీవల రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చారు. రాజ్యసభలో ప్రస్తావించడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనికుమార్‌తో ప్రత్యేకంగా భేటీ అయి జర్నలిస్టుల రైల్వే పాసుల గురించి వివరించారు. రైల్వేలో ప్రయాణించే వారందరికీ టికెట్ ధరలో 50 శాతం తగ్గించి అందిస్తున్నామని మంత్రి వివరించగా జర్నలిస్టులకు ఆ 50 శాతంలో మరో 50 శాతం రాయితీ కల్పించాలని ఎంపి వివరించారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి సుముఖత వ్యక్తం చేశారు. రాయితీ సౌకర్యాన్ని కల్పించేంత వరకు కేంద్రపై ఒత్తిడి తీసుకు వస్తానని ఎంపి వద్దిరాజు రవిచంద్ర జర్నలిస్టులకు వివరించారు. రైల్వే సౌకర్యంతో పాటు జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా తాను ముందుంటానని ఇండ్ల స్థలాల కోసం కూడా కృషి చేస్తానని ఈ సందర్భంగా వద్దిరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాలరావు, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జి, జిల్లా నాయకులు నల్లజాల వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టియుడబ్ల్యూజె(టిజెఎఫ్), టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు ఎంపి వద్దిరాజు రవిచంద్రను కలిసి రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్‌లపై గళం విప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీకి సిద్ధం



**ప్రజాపక్షం/పెనుబల్లి:** అదిగో సన్న బియ్యం.. ఇదిగో సన్న బియ్యం.. అని నెలపాటు ఊరించిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుని చెప్పాలని ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 15 నెలలు గెలుస్తున్నా సన్న బియ్యం కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందా లేదా అనే సందేహాలతో ఎదురు చూశారు కానీ ఆ సమయం రానే వచ్చింది. అధికారికంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉగాదినాడు నల్గొండ జిల్లాలో ప్రారంభించారు. ఈ సమాచారం ప్రచారమాద్యామాలలో తీవ్రంగా ప్రచారం కావడంతో ప్రజల సైతం నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తారా లేదా అని వాళ్లే రేషన్ షాపులలోకి సన్న బియ్యం వచ్చాయా లేదా అని వచ్చాయని నిర్ధారించుకుని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలం వ్యాప్తంగా 17,132 రేషన్ కార్డులు ఉన్నాయి. మొత్తం లబ్ధి పొందే లబ్ధిదారులు 46 వేల 636 మంది ఉన్నారు. మండలం మొత్తం ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున పంపిణీ చేసేందుకు పౌర సరఫరాల శాఖ సర్వం సిద్ధం చేసింది. అందులో భాగంగా పెనుబల్లి మండలానికి రెండు లక్షల 98,301 కేజీల బియ్యాన్ని మండలానికి సరఫరా చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతానికి 60 నుంచి 70 శాతం వరకే సన్న బియ్యం సరఫరా చేసినట్టు సమాచారం. అవి పంపిణీ చేసే లోపు మిగిలిన 30 శాతం సరఫరా చేసే అవకాశం ఉంది. మొత్తం మీద మండలంలోని లబ్ధిదారులందరికి సన్నబియ్యం సరఫరా అవుతుంది. మండలం మొత్తం రేషన్ షాపులు 28 ఉన్నట్టు అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 33 పంచాయతీలు ఉన్నాయి. అదే విధంగా మండలంలోని 28 షాపుల్లో నిన్నటి వరకు పంపిణీ చేసిన దొడ్డు బియ్యం సుమారు 56 టన్నుల బియ్యం నిల్వ ఉన్నట్టు తెలిసింది. వాటిని ఎక్కడికి తరలించాలి, ఎక్కడ ఉంచాలనేది తగిన సమాచారం. రేషన్ షాపు డీలర్లకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాలేదని తెలిసింది.

# మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ

**ప్రజాపక్షం/ తల్లాడ :** హిందూ ముస్లింల ఐక్యత విలసిల్లే విధంగా మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినం ఉంటుందని బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు సంగీతం సాయిచంద్ అన్నారు. సోమవారం ఆయన తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో ముస్లిం సోదరులతో కలిసి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రతిరోజు ఉపవాస దీక్షలు చేస్తూ సాయంత్రం దీక్ష విరమణ చేసే ఈ పవిత్ర రంజాన్‌మాసం ఎంతో గొప్పదని అన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతతో కలిసిమెలిసి ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో షేక్.సైదులు, షేక్.సాదిక్, నాగుల్‌మీరా, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అన్ని రేషన్‌షాపులకు చేరిక సన్న బియ్యం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ నెల నుండి రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందించనున్న సన్న బియ్యం మండల పరిధిలోని అన్ని రేషన్‌షాపులకు ఇప్పటికే చేరాయని తహశీల్దార్ మన్నె ఉషాశారద తెలిపారు. మండలంలో మొత్తం 28 రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం లబ్ధిదారులకు అందించనున్నట్లు ఆమె తెలిపారు. రేషన్‌కార్డులు ఉన్న లబ్ధిదారులందరికీ సన్నబియ్యాన్ని ప్రభుత్వం అందించనున్నదని తెలిపారు.

# ఘనంగా ధ్వజారోహణ రుద్ర హోమం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర వసంత నవరాత్రి బ్రహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అర్చకులు వేదపండితులు సిబ్బంది స్వామి వారి కోనేటి నుంఇ తీర్థపు బిందె తీసుకుని వచ్చి జ్యోతిప్రజ్వలన చేసి బ్రహోత్సవాలకు అంకురార్పణ చేశారు. సోమవారం సకల దేవలను, ముక్కోటి దేవతలను బ్రహోత్సవాలను తిలకించేందుకు ఆహ్వానిస్తూ స్వామి వారి వాహన రూపుడైన గరుఢ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు రుద్రంహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ సిబ్బంది, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దోర్నాల కృష్ణకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ మధిర :** గత 35 సంవత్సరాలుగా పోలీస్‌శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి పదవి విరమణ పొందిన దోర్నాల కృష్ణను జిజెసి వాకర్స్ అండ్ రన్నర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జరిగిన కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ హెడ్‌కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవివిరమణ పొందిన దోర్నాల కృష్ణ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కోట జయరాజ్, రమేష్, రవి, పోలే సుధాకర్, చిలుకూరు సుధాకర్, సుగణరావు, కేశవులు, మధు, ప్రశాంత్, ఆనంద్‌బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణం, మండలంలో రంజాన్ వేడకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజా న్ సందర్భంగా బంధువులకు, స్నేహితులకు సేమియాను పంచి పెట్టారు. ముస్లిం సోదర, సోదరీమణులు నూతన వస్త్రాలను ధరించి భక్తిశ్రద్దలతో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం ఐక్య సంఘం కమిటీ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

# గ్రూప్ 1లో ఉద్యోగం సాధించిన రాహుల్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడకు చెందిన చింతా రాహుల్ చిన్ననాటి నుండి కష్టపడి చదివి గ్రూప్ 1 ఉద్యోగం సాధించాడు., సోమవారం ఆ కొలువు సాధించిన యువకుడు రాహుల్‌ను తల్లాడ మండల నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మల్టీజోన్‌లో 115వ ర్యాంక్, రాష్ట్ర వ్యాప్తంగా 232వ ర్యాంకు రావడంతో ఆయనకు ఆర్డిఓ, డిఎస్పీ ఉద్యోగం వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, నర్సింహారావు, నున్నా శ్రీనివాసరావు, తవిడిశెట్టి యుగంధర్‌రెడ్డి, జర్నలిస్టు ఎండి బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకర్‌రెడ్డిని ఆశీర్వదించిన సండ్ర



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి తనయుడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్‌రెడ్డి అన్నప్రాసన వేడుక సోమవారం వారి సృగృహంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై చిన్నారి దగ్గుల శ్రీకర్‌రెడ్డిని ఆశీర్వదించారు. నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, ఉన్నతమైన స్థితిలోఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడెం వీరమోహన్‌రెడ్డి, పెనుబల్లి మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, దుగిదేవర యుధిస్టర్, పట్టణ అధ్యక్షులు జివిఆర్, మారెళ్ళ దేవేందర్, సంగసాని శ్రీను, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గోపిశెట్టి సుస్మితాకు సన్మానం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా సుస్మితాను నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి శాలువాలతో సన్మానించి సత్కరించారు. సుస్మిత చిన్ననాటి నుండి మంచిగా కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించిందని, ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్ 1 పరీక్ష రాసి మరో విజయం సాధించిందని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సరికొండ కస్తూరిరాజ్ ఉన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకలను మండలంలోని ముస్లిలందరూ సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం ఉదయాన్నే కొత్త బట్టలు ధరించి మసీదులకు వెళ్లి ఒకరినొకరు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని 12మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం కమిటీ అధ్యక్షులు షేక్‌బాసిత్‌అలీ, కార్యదర్శి మహమ్మద్‌రఫీ, ట్రెజరరీ షేక్.నాగుర్‌మీరా, జిలాని, మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# కూరాకులను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణంను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పరామర్శించారు. కూరాకుల నాగభూషణం సత్తుపల్లి వెళ్తుండగా నూతన కలెక్టరేట్ వద్ద గేదె రోడ్డుకు అడ్డంగా రావడంతో కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కూరాకుల నాగభూషణంతో పాటు భార్య యాదమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపి వద్దిరాజు పరామర్శ...**

డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం దంపతులను ఎంపి వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చేరిన కూరాకుల నాగభూషణంతో పాటు భార్య యాదమ్మ దంపతులను ఎంపి వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రంజాన్ పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం గాంధీచౌక్‌లోని ఈద్గా నందు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నమాజ్ చేశారు. అనంతరం కార్పొరేటర్ మగ్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ కౌన్సిలర్ నజీముద్దీన్, టౌన్ మైనార్టీ అధ్యక్షులు షంషుద్దీన్, ప్రచార కార్యదర్శి షకీనా, నాయకులు తౌసిఫ్, ఖయ్యూం, మస్తాన్, మున్నా, అహ్మద్, ఆసిఫ్, షౌకత్, హకీం, ముజాహిద్, అబ్బాస్, అసద్, అఫ్జల్ తదితరుల ఇండ్లకు వెళ్లి రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, పసుమర్తి రాంమోహన్‌రావు, పల్లా రోజ్‌లీనా, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, పాలడుగు పాపారావు, ధనాల కొండయ్య, మాటేటి కిరణ్, దయాకర్, అశోక్, వీరేందర్, ఫిరోజ్, చోటు, సోహెల్, చంటి, ఇజారుద్దీన్, షారూఖ్, వహిద్ ఉన్నారు.

# మామిడి పండ్ల మేళాను ప్రారంభించిన మేయర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని పెవిలియన్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళాను మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆదర్శ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఖమ్మం నగర ప్రజలకు ఎటువంటి రసాయనాలు వాడకుండా సహజ సిద్ధంగా పండించిన మామిడి పండ్లను విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ రకాల జాతులకు సంబంధించి మామిడి పండ్లతో పాటు పచ్చడి మామిడికాయలను కూడా ఈ మేళాలో విక్రయించనున్నట్లు ఆయన తెలిపారు. తక్కువ ధరకు నాణ్యమైన మామిడి పండ్లను నగర ప్రజలకు అందించడం కోసమే మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారులు, నాయకులు పాలెపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/కరకగూడెం:** పరస్పర శాంతికి, సహనానికి, సహృద్భావానికి ప్రతీకగా ముస్లిం ప్రజానీకం నిర్వహించుకునే రంజాన్ పండుగను సోమవారం కరకగూడెం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కొత్త దుస్తులు ధరించి, స్థానిక మసీద్‌లో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేసారు. ఈ మేరకు కరకగూడెం జామే మస్జిద్ నందు మౌలానా మొహమ్మద్ ఫిరోజ్ రంజాన్ గొప్పతనాన్ని వివరించి శాంతి సందేశాన్ని ఇచ్చారు. రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం స్నేహితులు, బంధువులను కలుసుకుని ముస్లిం సోదరులు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే కోరం



**ప్రజాపక్షం/ఇల్లందు:** రంజాన్ పర్వదిన వేడుకల్లో భాగంగా పట్టణంలోని పలు ముస్లిం కుటుంబాల నివాసానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆతిధ్యాన్ని స్వీకరించి ఎమ్మెల్యే కోరం కనకయ్యను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఏఎమ్‌సీ చైర్మన్ బానోత్ రాంబాబు, నియోజకవర్గ నాయకులు మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, పూనెం సురేందర్, డి.శివకుమార్, ఉల్లింగ సతీశ్, నవీన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు దానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలువురు ముస్లిం సోదరుల ఇండ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహారా ముక్తార్ నివాసానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నగర యువజన నాయకులు ఆసీఫ్ నివాసానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి రంజాన్ వేడుకల్లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లమ్మకు మంత్రి తుమ్మల నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ నాయకులు పల్లెబోయిన చంద్రం మాతృమూర్తి పల్లెబోయిన పుల్లమ్మ మృతికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు. సోమవారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో పుల్లమ్మ దశ దిన కర్మలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని పుల్లమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, నాయకులు సాధు రమేష్‌రెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, అంజిరెడ్డి తదితరులు పుల్లమ్మకు నివాళులర్పించారు.

# రామాలయంలో బోరు, మోటార్ ఏర్పాటు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతం సారధినగర్‌లోని రామాలయంలో భక్తుల సౌకర్యార్థం కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్ ఆధ్వర్యంలో బోరు, మోటార్ ఏర్పాటు చేశారు. సోమవారం రామాలయంలో ఏర్పాటు చేసిన బోరు, మోటార్‌ను కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తన సొంత నిధులతో బోరు, మోటార్ ఏర్పాటు చేసిన సాయికిరణ్‌ను అభినందించారు. రామాలయంలో బోరు, మోటార్ ఏర్పాటు చేసినందుకు భక్తులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇమామ్‌లకు రంజాన్ తోఫా అందజేత



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి తన సొంత ఖర్చులతో మండలంలోని ఉన్న 12 మసీదుల ఇమామ్‌లకు రంజాన్ తోఫాను అందించారు. మండల కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్.జానిబాషా ఆధ్వర్యంలో మసీదులకు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, షారుక్, టౌన్ అధ్యక్షులు షేక్.ఇస్మాయిల్, ముస్లిం ఐక్య సంఘం కమిటీ అధ్యక్షులు షేక్. భాషిత్‌అలీ, సెక్రటరీ మహమ్మద్ రఫీ, మసీదు కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న హరిప్రియ



**ప్రజాపక్షం/ఇల్లందు:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ ఈద్గా ప్రార్ధనలో పాల్గొని ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి సేమియాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పట్టణ శ్రేణులతో కలిసి అబ్దుల్‌నబీ ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జేకేశ్రీను, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, పట్టణ కమిటీ నాయకులు గిన్నారపు రాజేష్, ఎన్.హరికృష్ణ, రాచపల్లి శ్రీను, ఎన్.వసంతరావు, ఎస్.కే.సర్దార్‌పాషా, ఎస్. శ్రీను, ఎస్.రాజేష్, బజార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు : ఎస్ఐ



**ప్రజాపక్షం/కారేపల్లి:** అన్ని కులమతాలు కలిసి ఐక్యంగా సెక్యులరిజం రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని హిందూ ముస్లిం క్రైస్తవ అందరం కలిసి జీవించాలని కారేపల్లి ఎస్ఐ ఎన్ రాజారాం అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు, సోదరీమణులకు ఆయన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరం కలిసి కట్టుగా ఉండాల్సిన అవసరం ఉందని, అందరూ సమిష్టిగానే పండుగను జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు.